నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 15 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 15, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES

## హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి

### ఎంఆర్‌డీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలు



సిటీబ్యూరో, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ ) : రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐఏఎస్ బదిలీల్లో భాగంగా కేంద్ర సర్వీసుల నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలిని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆమెకు మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎంఆర్‌డీసీఎల్) ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇదిలా ఉంటే హెచ్ఎండీఏలో జాయింట్ కమిషనర్ హోదా లేదు. ఆమ్రపాలికి ఆ పదవి ఇవ్వడంపై చర్చ జరుగుతున్నది. సెక్రటరీ పోస్టును అప్‌గ్రేడ్ చేసి జేసీగా ఇచ్చారా? అని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. కమిషనర్‌తో పాటు జాయింట్ కమిషనర్ కూడా కొనసాగే అవకాశం ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే సుమారు ఐదేండ్ల కాలంగా హెచ్ఎండీఏకు పూర్తి స్థాయి కమిషనర్ లేకపోవడంతో పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ ఆ బాధ్యత నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన స్థానంలో పూర్తి స్థాయి కమిషనర్ బాధ్యతలను సీనియర్ ఐఏఎస్‌కు ఇస్తారన్న చర్చ కూడా ఉద్యోగ వర్గాల్లో జరుగుతున్నది.

# స్మార్ట్ పార్కింగ్




### 250 కార్లు.. 100 బైకులు పార్కింగ్ చేసుకునే సౌకర్యం

- నాంపల్లిలో 15 అంతస్తులతో ఆటోమేటెడ్ మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్
- నిర్మాణం చేపట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం
- తుది దశకు చేరిన పనులు.. త్వరలో అందుబాటులోకి..

సిటీబ్యూరో, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): నాంపల్లిలో ఆటోమేటెడ్ మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాంపల్లిలో సుమారు ఆరు ఎకరాల స్థలంలో 15 అంతస్తుల భవన నిర్మాణాన్ని పీపీపీ విధానంలో రూ. 60 కోట్లతో చేపట్టింది. మెట్రో రైల్ ఆధ్వర్యంలో ఈ పనులు చివరి దశకు చేరుకున్నాయని, త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు.

#### ప్రత్యేకతలు ఇవే..

- 0.5 ఎకరాలు (దాదాపు 2వేలకు పైగా గజాల్లో) 15 అంతస్తుల్లో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ విధానంలో నిర్మాణం.
- 10 అంతస్తుల్లో పార్కింగ్ సౌకర్యం, 5 అంతస్తుల్లో వ్యాపార సంస్థల ఏర్పాటు.
- పీపీపీ విధానంలో రూ. 60 కోట్లతో పనులకు జర్మనీకి చెందిన పాలిస్ సంస్థ సహకారం.
- సుమారు 250 కార్లు, 100 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునే సౌకర్యం.
- పార్కింగ్ కాంప్లెక్స్‌కు అనుసంధానంగా నాంపల్లి మెట్రో స్టేషన్‌కు, గాంధీభవన్ వైపు స్కైవాక్‌ల నిర్మాణం.
- సోలార్‌తో పాటు విండ్ పవర్ ఉత్పత్తి చేసేలా సరికొత్త వ్యవస్థ.
- స్మార్ట్ కార్డుతోనే పార్క్ చేసిన కారు తిరిగి పొందేలా సాంకేతిక పరిజ్ఞానం.
- కాంప్లెక్స్‌లో ఇన్ అండ్ అవుట్ టర్మినల్ వద్ద కారు నిలిపితే.. యంత్రాల ద్వారానే నిర్ణీత పార్కింగ్ ప్రదేశానికి

## మనసా.. మనసా..



ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2020 మానస వారణాసి గురువారం నగరంలో సందడి చేసింది. కొత్తపేటలో ఓ నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఈ ముద్దుగుమ్మ.. 'మనసా..మనసా'.. అనే పాట చరణాలు యువకుల హృదయాల్లో మార్మోగేలా..ట్రెడిషనల్ లుక్‌లో ఆకట్టుకున్నది.

- సిటీబ్యూరో, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ)

## చార్మినార్ చార్ కమాన్‌ల పునరుద్ధరణ

అర్వింద్ కుమార్ ట్వీట్



చారిత్రక చార్మినార్ చుట్టూ శిథిలావస్థకు చేరుకున్న నాలుగు ప్రవేశ ద్వారాలను పునరుద్ధరించనున్నట్లు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. కుతుబ్ షాహీ కాలంలో చార్మినార్ చుట్టూ ఈ చార్ కమాన్‌లను అందంగా నిర్మించారు. ఈ రాతి కట్టడాలు పూర్వ వైభవాన్ని కోల్పోయి.. శిథిలావస్థకు చేరడంతో ఓ నగరవాసి వీటి పునరుద్ధరణ కోసం అర్వింద్ కుమార్‌కు ట్వీట్ చేయగా, ఆయన పై విధంగా సమాధానమిచ్చారు.

## చిక్కకుండా.. దొరకకుండా..

ఒక్కో చోట.. ఒక్కో నంబర్

- టోల్ గేట్ల వద్ద పోలీసులు లేరని నిర్ధారించుకున్నాకే ప్రయాణం
- గంజాయి స్మగ్లర్ల సరికొత్త ఎత్తుగడలు
- అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న ఎస్‌వోటీ

2